ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM




: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
21-08-2025,గురువారం

## ఆత్మసైర్యంతో కేన్సర్‌ను జయించవచ్చు



**న్యూఢిల్లీ, ఆగస్టు21:** అవగాహనతో, ఆత్మస్థయిర్యంతో క్యాన్సర్ ను జయించవచ్చునని మిస్ వరల్డ్ ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ అన్నారు. 16 ఏళ్లకే తాను బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడ్డానని ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ తెలిపారు. అవగాహనతో తొలి దశలోనే వైద్యం తీసుకున్నానని దానితో బ్రెస్ట్ క్యాన్సర్ను జయించానని ఉద్ఘాటించారు. మహిళల్లో ఎక్కువగా బ్రెస్ట్ క్యాన్సర్ మరణాలు సంభవిస్తున్నాయన్నారు. తొలి దశలోనే గుర్తిస్తే ఈ వ్యాధి నుంచి బయటపడొచ్చని తెలిపారు. కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం డోకిపర్రులో ప్రపంచ సుందరీమణులు సందడి చేస్తున్నారు. తెలుగు సంప్రదాయ వస్త్రధారణలో గ్రామంలో మిస్ వరల్డ్ ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ. మిస్ ఆసియా కృష్ణా గ్రావిడెజ్ పర్యటించారు. >>2

# ఉపాధి హామీ పథకంలో పూర్తి స్థాయి పనులు


## .పంచాయతీ రాజ్ శాఖ రూ.179.38 కోట్ల బిల్లుల చెల్లింపు



. క్లోజ్ చేసిన 3,54,177 పనులు ప్రస్తుతం ఆన్ గోయింగ్ వర్కులుగా మార్పుచేశారు

.గ్రామీణ పనుల బిల్లుల చెల్లింపులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు

**విజయవాడ, ఆగస్టు21:** గ్రామీణాభివృద్ధికి ఉపాధి హామీ పథకం పరిధిలో పూర్తి స్థాయిలో పనుల చేపడతామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. సచివాలయంలో నిర్వహించిన నరేగా పనులు, పెండింగ్ బిల్లుల చెల్లింపు తదితరంశాలపై నిర్వహించిన సమావేశంలో సీఎం చంద్రబాబు చర్చించారు. గత ప్రభుత్వ హయంలో నిలిపివేసిన నరేగా బిల్లులన్నింటిని చెల్లిస్తున్నామన్నారు. 2014 19 మధ్య కాలంలో జరిగిన ఉపాధి హామీ పథకం(నరేగా) పనులకు బిల్లుల చెల్లింపు విషయంలో కూటమి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా నాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన నరేగా పనులకు బిల్లులు చెల్లించలేదు. బిల్లులు ఇవ్వకుండా వర్కులను క్లోజ్ చేసింది. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దీనిపై ప్రత్యేక శద్ద పెట్టింది. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో సిఎం చంద్రబాబు ఈ విషయంపై పలు మార్లు చర్చించి నిధుల చెల్లింపులకు ఉన్న అడ్డంకులను తొలగించారు. ఇందులో భాగంగా వైసీపీ ప్రభుత్వం క్లోజ్ చేసిన 3,54,177 పనులు ప్రస్తుతం ఆన్ గోయింగ్ వర్కులుగా మార్పుచేశారు. గ్రామీణ పనుల బిల్లుల చెల్లింపులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు కేంద్రం ఇచ్చిన ఈ వెసులుబాటుతో పనులు చేసిన వారికి బిల్లులు చెల్లింపు చేయడం ద్వారా న్యాయం చేసే అవకాశం ఏర్పడింది. ఈ ప్రక్రియపై సిఎం చంద్రబాబు సమీక్షా సమావేశాల్లో అధికారులకు మార్గనిర్దేశనం చేశారు. మొత్తం రూ.179.38 కోట్ల బిల్లుల చెల్లింపునకు సంబంధించి 5.54 లక్షల పనులను ఆన్ గోయింగ్ వర్కులుగా నమోదు చేశారు. దీనికి సంబంధించి కసరత్తు పూర్తి చేసిన పంచాయతీ రాజ్ శాఖ రూ.179 కోట్లకు గాను రూ.145 కోట్లను ప్రస్తుతం అప్లోడ్ చేసింది. ఈమొత్తానికి సంబంధించి ఆర్థిక శాఖ ఎన్ఐసికి నిధులు విడుదల చేసింది. పనులు చేసిన చిన్న కాంట్రాక్టర్లు, గ్రామస్తుల అకౌంట్లలో 23వ తేదీన ఈ మొత్తం నిధులు జమకానున్నాయి. మిగిలిన మొత్తానికి సంబంధించి పలు సాంకేతిక కారణాలతో చెల్లింపు ప్రక్రియ నిలిచింది. అవసరమైన ఎస్టిమేషన్ లేకపోవడం, ఖర్చు చూపకపోవడం, ఆ పనిచేసిన ప్రాంతాలు పట్టణ ప్రాంతంలో విలీనం కావడం వంటి కారణాలతో ఆయా పనుల బిల్లుల చెల్లింపు ప్రక్రియ పెండింగ్లో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.



## ట్రిపుల్ ఐటీ లో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి

**విజయవాడ, ఆగస్టు21:** వైఎస్ఆర్ జిల్లాఇడుపుల పాయలోని ట్రిపుల్ ఐటీ మరోసారి విషాదకర ఘటనతో వార్తల్లోనిలిచింది. పీయూసీ చదువుతున్న ఒకవిద్యార్థి ఆత్మహత్యకు పాల్పడడంతో క్యాంపస్‌లో తీవ్ర విషాదం నెలకొంది. బాత్రూమ్ లో ఉరేసుకున్న విద్యార్థి ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో పీయూసీ చదువుతున్న నరసింహ నాయుడు అనే విద్యార్థి బాత్రూమ్‌లోని కిటికీకి ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం, ఫరీద్‌పేటకు చెందిన ఈ విద్యార్థి కుటుంబ పరిస్థితులు, వ్యక్తిగత సమస్యలు కారణంగా తీవ్ర నిరాశకు గురై ఇలా దారుణ నిర్ణయం తీసుకున్నాడని ప్రాథమిక సమాచారం. కుటుంబ పరిస్థితులు - మానసిక ఒత్తిడి అధికారుల సమాచారం ప్రకారం, విద్యార్థి తండ్రి కొంతకాలం క్రితం మరణించగా, ఇటీవల అతను మొబైల్‌ఫోన్‌కు బానిస కావడం వల్ల చదువుపై ఆసక్తి తగ్గిందని చెబుతున్నారు. ఈ మానసిక ఒత్తిడే అతన్ని ఆత్మహత్యకు ప్రేరేపించి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. సంఘటనపై అధికారుల స్పందన విద్యార్థి మృతదేహాన్నివేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. >>2

## ఎఐ సాయంతో 1, 2 గంటల్లో శ్రీవారి దర్శనం టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు



**తిరుమల, ఆగస్టు21:** శ్రీవారి భక్తులకు టిటిడి గుడ్ న్యూస్ చెప్పింది. తిరుమల శ్రీవారి దర్శనం వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటోంది. ఈ విషయాన్ని తిరుమల తిరుపతి దేవ స్థానం చైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడించారు. ఎఐ సాయంతో తిరుమల శ్రీవారి దర్శనం 1,2 గంటల్లోగా కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అలాగే తిరుమలలో కొత్త క్యాంటీన్లు, శ్రీవాణి దర్శనం వేళల మార్పు, విఐపి దర్శన సమయం గురించి హైదరాబాద్లో జరిగిన విలేకర్ల సమావేశంలో కీలక వివరాలు వెల్లడించారు. తిరుమల శ్రీవారి భక్తులకు టిటిడి శుభవార్త వినిపించింది. తిరుమలలో ఏటికేడు భక్తుల రద్దీ పెరుగుతోంది. శ్రీనివాసుడి దర్శనంకోసం విచ్చేస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈ క్రమంలో తిరుమలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టిటిడి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటోంది. అయితే విశేష పర్వదినాలు, ఉత్సవాలు, పండుగల సమయంలో తిరుమలలో భక్తుల రద్దీ విపరీతంగా ఉంటోంది. దీంతో ఇలాంటి రోజులలో శ్రీవారి దర్శనానికి గంటలు గంటలు సమయం పడుతోంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని టిటిడి సరికొత్త ఆలోచన చేస్తోంది. దేవదేవుడి దర్శనం కోసం వచ్చే భక్తులకు వేగంగా దర్శనం కల్పించేందుకు చర్యలు చేపడుతోంది. టిటిడి కీలక నిర్ణయాలు:భక్తులకు వేగవంతమైన దర్శనం ఆర్టిఫిషియల్‌అంటెలిజెన్స్ సాయంతో గంటనుంచి రెండు గంటల్లో శ్రీవారి దర్శనం కల్పిం చేందుకు చర్యలు తీసుకుంటోంది. అలాగే తిరుమలలో త్వరలోనే కొత్త క్యాంటీన్లను ప్రారంభిస్తామని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడించారు. టిటిడిలో పనిచేసే అన్యమత సిబ్బందిని బదిలీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అలాంటి వారిని స్వచ్ఛంద పదవీ విరమణ పథకం కింద పంపించేలా ప్రణాళికలురచిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే సిబ్బంది ఎవరైనా అన్యమత ప్రచారంలో పాల్గొంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మరోవైపు తిరుమలలో శ్రీవాణి టికెట్ల దర్శన సమయాలు మారుస్తామన్న టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు.. ఉదయం శ్రీవాణి దర్శనం టికెట్లు తీసుకున్న భక్తులు సాయంత్రాని కల్లా శ్రీవారిని దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తు న్నట్లు వివరించారు. అలాగే తిరుమలలో విఐపి దర్శనాలను ఉదయం 8 నుంచి 8.30 గంటలకు ముగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు.

## క్యాన్సర్ కేసుల గుర్తింపునకు ఎన్సీడీ 4.0 సర్వే



**విజయవాడ, ఆగస్టు21:** రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ లక్షణాలున్న వారిని ప్రాథమిక దశలోనే గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందు కోసంవచ్చే అక్టోబరు నుంచి అసంక్రమితవ్యాధుల (ఎన్సీడీ)4.0 సర్వే పేరిట ఇంటింటా వివరాలు సేకరించనుంది. సర్వే తీరుపై ఈ నెల 21 నుంచి సెప్టెంబరు 20 వరకు 18 వేల మంది వైద్యులు, ఆరోగ్య సంరక్షణ సహాయకులకు వైద్య ఆరోగ్య శాఖశిక్షణ ఇవ్వనుంది. గతేడాది నవంబర్లో నిర్వహించిన ఎన్సీడీ3.0సర్వేలో రక్తపోటు, మధు మేహం, క్యాన్సర్ పీడితులను గుర్తించారు. నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ లక్షణాలు ఉన్న వారిలో కొందరు వివరాలు చెప్పడానికి, పరీక్షలకు ఆసక్తి చూపలేదు. తద్వారా వాస్తవ పరిస్థితులు వెలుగులోకి రాలేదు. తాజా సర్వేలో కేవలంక్యాన్సర్ లక్షణాలు ఉన్నవారిని మాత్రమే గుర్తించనున్నారు. సర్వే లక్ష్యాలపై జనంలో అవగాహన కల్పించేందుకు సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారంతో పాటు ప్రజాప్రతినిథులను కూడ భాగస్వాములను చేయాలని ప్రభుత్వంనిర్ణయించింది. గతంలో ఎన్సీడీ 3.0 సర్వేలో ఆరోగ్యశాఖ 225 ప్రశ్నలు అడిగింది. ఇన్ని ప్రశ్నలకు సమాధానాలు రాబట్టడం ఇబ్బందిగా మారింది. 4.0 సర్వేలో ప్రశ్నలను 28కి తగ్గించారు. 18 ఏళ్ళు పైబడిన 4.10కోట్ల మంది నుంచి ఈప్రశ్నలకు సమాధానాలు రాబడతారు. పురుషుల్లో నోటి క్యాన్సర్ మహిళల్లో రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారి వివరాలుసేకరిస్తారు. ప్రాథమిక స్థాయిలో సర్వేలో ఓ అంచనాకు వచ్చి వైద్యుల సమక్షంలో మరోసారి పరీక్షిస్తారు.

## భక్తుల సౌలభ్యానికి ప్రత్యేక ఏర్పాట్లు



**తిరుమల, ఆగస్టు21:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి సెప్టెంబర్ 24 నుండి తొమ్మిదిరోజులు జరగనున్న సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సౌలభ్యంగా ఏర్పాట్లు చేపడుతున్నట్లు 22 జె. శ్యామలరావు, అదనపు చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి తెలిపారు. తొమ్మిదిరోజులు ఉదయం వాహనసేవలు ఆలయమాఢ వీధుల్లో ఊరేగనున్నందున వేడుకలకు అశేషంగా భక్తులు తరలివస్తారని అంచనాతో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేపట్టడం జరుగుతోందన్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో గ్యాలరీలకు ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, అందులో ఉండే భక్తులకు సౌకర్యాలు, సదుపాయాలు, భద్రత పరంగా తదనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పటిష్ట ఏర్పాట్లపై బుధవారం సాయంత్రం ఆలయ మాడవీధుల్లో తనిఖీలు చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీవి. హర్షవర్ధన్ రాజు, టిటిడి సివిఎస్ ఒ కెవి మురళీ కృష్ణ, తిరుమల అదనపు ఎస్పీ ఐ. రామకృష్ణ, డిఎస్పీ కె. విజయశేఖర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, టిటిడి విజిలెన్స్ విఎస్పీలు ఎన్టీవిరామ్కుమార్, సురేంద్ర, ఆలయ >>2

## జీతం అడిగితే రాత్రికి రాత్రే పొమ్మన్నారు..ఉద్యోగుల ఆవేదన




**హైదరాబాద్, ఆగస్టు21:** ఉప్పల్ ఐడీఏలోని ఒక ఐటీ సంస్థలో జీతం కోసం అడిగిన ఉద్యోగులను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లిన సంఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. జీతం అడిగిన ఉద్యోగులపై చర్యలు ఫ్రూజెస్ ఐటీ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో ఔట్‌సోర్సింగ్ ఆధారంగా పనిచేస్తున్న 14మంది ఉద్యోగులు జులై నెలజీతం ఎప్పుడిస్తారో మంగళవారం యాజమాన్యాన్నిఅడిగారు. అయితే, ఈఅడిగిన ప్రశ్నే పెద్దసమస్యగా మారి, మేనేజ్మెంట్ వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చింది. రాత్రి పూట పోలీస్ స్టేషన్‌లో కూర్చోబెట్టిన ఉద్యోగులు సమాచారం అందుకున్న పోలీసులు ఉద్యోగులను ఉప్పల్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. బుధవారం ఉదయం వరకు స్టేషన్‌లోనే కూర్చోబెట్టారని ఉద్యోగులు తెలిపారు. ఈసంఘటన తమకు తీవ్ర మానసిక వేదన కలిగించిందని వారు వాపోయారు. అయితే ఉద్యోగులు కంపెనీ ప్రాంగణంలో గొడవ సృష్టించారని, అందుకే మేనేజ్మెంట్ ఫిర్యాదు చేసిందని పోలీసులు తెలిపారు. యాజమాన్యం ఫిర్యాదు మేరకే వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చామని స్పష్టంచేశారు. ఉద్యోగుల ఆవేదన జీతం అడగడం తప్పా? పని చేసినందుకు వేతనం కావాలని అడిగితే ఇంత పెద్దశిక్ష విధించాలా?"అంటూ ఉద్యోగులు ఆవేదన వ్యక్తంచేశారు. తమ సమస్యను పరిష్కరించాల్సిన సమయంలో మరింత ఇబ్బందులు కలిగించారని వారు ఆరోపించారు.

## రామంతాపూర్ ఘటనకు అందరూ బాధ్యులే



**హైదరాబాద్, ఆగస్టు21:** రామంతాపూర్లో ని గోఖలేనగర్ లో శ్రీకృష్ణాజన్మాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి కేబుల్ వైరు తగిలి విద్యుదాఘాతంతో ఐదుగురు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఐదుగురి ప్రాణాలు పోవడానికి విద్యుత్ స్తంబాలపై అమర్చిన కేబుల్ వైర్లు కారణమని, వెంటనే వైర్లను తొలగించాలని డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్రజల ప్రాణాలకు బాధ్యులెవరు: జస్టిస్ నగేష్ రంగంలోకి దిగిన విద్యుత్ సిబ్బంది నగరంలోని అన్ని ప్రాంతాల్లో కేబుల్ వైర్ల తొలగింపును చేపట్టారు. ఈ క్రమంలో కేబుళ్ల తొలగింపు అంశంపై భారతీ ఎయిర్టెల్ టెలికామ్ సంస్థ హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్పై బుధవారం విచారణ చేపట్టిన జస్టిస్ నగేష్ భీమపాక కేబుళ్ల పునరుద్ధరణ సమస్య కాదని, ప్రజల ప్రాణాలకు బాధ్యులెవరని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు, జీహెచ్ఎంసీ, సర్వీస్ ప్రొవైడర్లు ఎవరికి వారు చేతులు దులిపేసుకుంటే ఎలా? ఈ దుర్ఘటనకు అందరూ బాధ్యులే. మనుషులంటే కాస్తదయ చూపాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. అయితేవిద్యుత్ స్తంభాలను వినియోగించు >>2

## భారీగా తగ్గనున్న పాలసీల ధరలు!



**న్యూఢిల్లీ, ఆగస్టు21:** ఆరోగ్య, వ్యక్తిగత జీవిత బీమా ప్రీమియం ధరలు త్వరలో భారీగా తగ్గే అవకాశం ఉంది. ఈ పాలసీలపై ప్రస్తుతం విధించే 18 జీఎస్టీని మినహాయించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. బీమా రంగంపై ఏర్పాటు చేసిన మంత్రుల బృందం కన్వీనర్ సామ్రాట్ చౌదరి ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ ప్రతిపాదనకు అన్ని రాష్ట్రాలు సానుకూలంగా స్పందించాయని, త్వరలోనే జీఎస్టీ కౌన్సిల్‌కు దీనిపై ఒక నివేదిక సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ణయం అమలయితే, బీమా పాలసీలు సామాన్య ప్రజలకు మరింత అందుబాటులోకి వస్తాయి. పన్ను రాబడి తగ్గినప్పటికీ ప్రజలకు మేలు బీమా పాలసీలపై జీఎస్టీని పూర్తిగా మినహాయించడం వల్ల కేంద్ర ప్రభుత్వానికి సుమారు రూ.9,700 కోట్ల పన్ను రాబడి తగ్గే అవకాశం ఉంది. అయినప్పటికీ, ప్రజల ఆరోగ్య భద్రత, ఆర్థిక భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కరోనా మహమ్మారి తర్వాత ఆరోగ్య బీమా అవశ్యకత పెరిగిన నేపథ్యంలో, ఈ నిర్ణయం కోట్లాది మందికి ప్రయోజనం చేకూరుస్తుంది. ప్రీమియం భారం తగ్గడం వల్ల ఎక్కువ మంది ఆరోగ్య, జీవిత బీమా పాలసీలను తీసుకునేందుకు ముందుకు వస్తారు. అందరికీ అందుబాటులో ఆరోగ్య బీమా ఈ ప్రతిపాదన అమలైతే, ముఖ్యంగా మధ్యతరగతి, పేద కుటుంబాలకు పెద్ద ఊరట లభిస్తుంది. ప్రస్తుతం అధిక ప్రీమియంల కారణంగా బీమా పాలసీలను తీసుకోలేని వారు కూడా భవిష్యత్తులో ఈ పథకాలను సద్వినియోగం చేసుకోగలరు. ఈ నిర్ణయం దేశంలో ఆరోగ్య బీమా కవరేజీని పెంచడమే కాకుండా, ప్రజల ఆర్థిక భద్రతను బలోపేతం చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు. జీఎస్టీ కౌన్సిల్ ఆమోదం లభిస్తే, త్వరలోనే బీమా ప్రీమియంలు తగ్గుముఖం పడతాయి.

## లిపులేఖ్ పాస్‌పై రాద్ధాంతం వద్దు. నేపాల్‌కు సూచించిన భారత్



**న్యూఢిల్లీ, ఆగస్టు21:** భారతదేశం నేపాల్ మధ్య సరిహద్దువివాదం మళ్లీ ఉధృతమైంది. ముఖ్యంగా లిపులేఖ్ పాస్ చుట్టూచర్చలు మళ్లీచురుకయ్యాయి. లిపులేఖ్ పాస్ వివాదం చిన్నది కాదు. ఇది 1816 సుగౌలి ఒప్పందం నుంచే మొదలైంది. ఆ ఒప్పందంలో కాళీ నది సరిహద్దుగా నిర్ణయించారు. కానీ ఆ నది ఎక్కడ మొదలవుతుందన్న దానిపై విభేదాలు ఉన్నాయి. నేపాల్ లిపులేఖ్ పాస్, కాలాపానీ, లింపియాధుర తమదేనని వాదిస్తోంది. వారి అభిప్రాయం ప్రకారం, ఈ ప్రాంతం కాళీనది తూర్పున ఉన్న కారణంగా తమభూభాగంలోకి వస్తుంది. భారతదేశం ఈ వాదనను పూర్తిగా తిరస్కరిస్తోంది. కాళీ నది మూలం ఉత్తరాఖండ్‌లోని నీటి ప్రవాహాల దగ్గరేఉందని చెబుతోంది. అందువల్ల లిపులేఖ్ పాస్ భారతదేశానికి చెందిందని స్పష్టం చేస్తోంది. వాణిజ్య ఒప్పందాలపై నేపాల్ అభ్యంతరం ఇటీవల లిపులేఖ్ పాస్ ద్వారా చైనాభారత వాణిజ్యం మళ్లీ ప్రారంభమవుతోంది. అయితే, నేపాల్ దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది మా భూభాగం. ఇక్కడ వాణిజ్యం తప్పు" అని ఖాట్మండు వాదిస్తోంది. భారత విదేశాంగ శాఖ తేల్చేసింది. మా వైఖరి స్పష్టంగా ఉంది. చరిత్ర, పటాలు, ఒప్పందాల ప్రకారం ఇది భారత్‌దే అని తెలిపింది. నేపాల్ అభ్యంతరాలను తగినట్టు కొట్టిపారేసింది. 2020లో కైలాష్ యాత్ర దారికి భారత్ కొత్త రహదారి నిర్మించింది. లిపులేఖ్ పాస్ వరకూ వెళ్లే ఈ మార్గంపై నేపాల్ ఘాటుగా స్పందించింది. తన భూభాగాన్ని ఆక్రమించారని ఆరోపించింది. వెంటనే కొత్త పటాన్ని కూడా విడుదల చేసింది. చరిత్రలో భారతచైనా వాణిజ్యం లిపులేఖ్, షిప్కి లా వంటి హిమాలయ పాస్‌ల ద్వారా వాణిజ్యం నడిచింది. శతాబ్దాలుగా ఇది సిల్క్ రూట్ భాగంగా కొనసాగింది. 1962 యుద్ధం తర్వాత ఇది దాదాపు నిలిచిపోయింది. తిదీతీ, ప్రపంచ బ్యాంకు లెక్కల ప్రకారం, ఈ సరిహద్దు వాణిజ్యం ద్వారా ఏడాదికి 5-6 బిలియన్ డాలర్లు లాభం వస్తుంది. కొత్తగా తెరుచుకోనున్న రూట్లు షిప్కి లా, సనతులా, బోమ్డిలా పాస్‌లు త్వరలో తెరుచుకోనున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, హిమాచల్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు వాణిజ్యంలో కీలకమవుతాయి. భారత్ చైనాకు ఎరువులు పంపనుంది. చైనా భారత్‌కు అరుదైన లోహాలను >>2

# ఆత్మస్థైర్యంతో కేన్సర్‌ను జయించవచ్చు

>> దోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామిని సుందరీమణులు దర్శించుకున్నారు. మంగళ హారతులు ఇచ్చి కుంకుమ బొట్లు పెడుతూ గ్రామస్తులు సుందరీమణులకు స్వాగతం పలికారు. దేవస్థాన ప్రాంగణంలో భారతదేశ సాంప్రదాయ కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు చూసి సుందరీమణులు మురిసిపోయారు. కృష్ణా జిల్లా దోకిపర్రు గ్రామంలో సుధారెడ్డి ఫౌండేషన్ – మెయిల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్ను మిస్ వరల్డ్ ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ, మిస్ ఆసియా కృష్ణా గ్రావిడెజ్, సుధారెడ్డి ఫౌండేషన్ అధినేత సుధారెడ్డి ప్రారంభించారు. ముఖ్యఅతిథులుగా మిస్ వరల్డ్ ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ, మిస్ ఆసియా కృష్ణా గ్రావిడెజ్ హాజరయ్యారు. పేద మహిళలకు ఆరోగ్యాన్ని సంరక్షించే కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. మిస్ వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్ సుధారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు తమలాంటి వారికి ఆదర్శనీయమని కొనియాడారు. గ్రామీణ మహిళల ఆరోగ్యం కోసం ఉచిత క్యాన్సర్ పరీక్షలు – అవగాహనతోనే రక్షణ గ్రామీణ మహిళలు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ సూచించారు. బ్రెస్ట్ క్యాన్సర్ ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు వస్తుందని సుధారెడ్డి ద్వారా తెలుసుకున్నానని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనటం సంతోషంగా ఉందని వెల్లడించారు. తొలి దశలోనే బ్రెస్ట్ క్యాన్సర్ వ్యాధిని గుర్తించి తగ్గించుకోవచ్చని ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ పేర్కొన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి: కృష్ణా గ్రావిడెజ్ :మహిళలు ఆరోగ్యంగా, బలంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని మిస్ ఆసియా కృష్ణా గ్రావిడెజ్ తెలిపారు. క్యాన్సర్ మహమ్మారిని తరిమికొట్టేందుకు మున్ముందు మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపడతామని కృష్ణా గ్రావిడెజ్ చెప్పుకొచ్చారు. ఇటువంటి మంచి కార్యక్రమాల్లో పాల్గొనటం సంతోషంగా ఉందని తెలిపారు. మహిళల్లో ఎక్కువగా వచ్చే బ్రెస్ట్ క్యాన్సర్పై అవగాహనతో పాటు తొలి దశలోనే చికిత్స అవసరమని చెప్పుకొచ్చారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు మెడికల్ సపోర్ట్ ఉండటం చాలా గ్రేట్ అని కృష్ణా గ్రావిడెజ్ పేర్కొన్నారు. సుధారెడ్డి ఫౌండేషన్ మెయిల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నామని సుధారెడ్డి ఫౌండేషన్ అధినేత సుధారెడ్డి తెలిపారు.

## లిపులేఖ్ పాస్‌పై రాద్ధాంతం వద్దు.

>> ఇవ్వనుంది. ఇది భారత్ తయారీ రంగానికి ఉపయోగపడనుంది. విదేశాంగ శాఖ పేర్కొంది, నేపాల్‌తో నిర్మాణాత్మక చర్చలకు మేము సిద్ధం. పటాలు, చరిత్ర ఆధారంగా పరిష్కారం కుదుర్చుకుందామని చెప్పింది. నేపాల్ తన రాజ్యాంగంలో మార్పులు చేసింది. లిపులేఖ్, కాలాపానీని తమ పటంలో చేర్చింది. చైనాకూ దీనిపై సమాచారం ఇచ్చినట్టు పేర్కొంది.

## రామంతాపూర్ ఘటనకు అందరూ బాధ్యులే

>> కుంటున్నందుకు డబ్బులు చెల్లిస్తున్నామని పిటిషనర్ న్యాయవాది కోర్టుకు తెలిపారు. కానీ, ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కేబుల్ వైర్లను కట్ చేస్తున్నారని, ఇంటర్నెట్ అంతరాయంతో పలుచోట్ల సేవలు నిలిచిపోయాయని చెప్పారు. ప్రజల ప్రాణాలే పోతుంటే ఇంటర్నెట్ సేవలు ఎందుకని టీజీఎస్పీడీసీఎల్ తరపు న్యాయవాది అన్నారు. విద్యుత్ స్తంభాలకు పరిమితికి మించి కేబుళ్లు ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల తొలగింపు అంశంపై టీజీఎస్పీడీసీఎల్, జీహెచ్ఎంసీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. అప్పటివరకు కేబుల్ వైర్లను తొలగించవద్దని ఆదేశించింది.

## ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి

>> ఘటనపై క్యాంపస్ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా విద్యార్థి తల్లికి సమాచారం అందించారు. మరోవైపు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. క్యాంపస్‌లో ఆత్మహత్యలు కొత్తవి కావుఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో విద్యార్థుల ఆత్మహత్యలు ఇదే తొలిసారి కాదు. గత కొన్నేళ్లలో కూడా విద్యార్థులు వ్యక్తిగత సమస్యలు, చదువు ఒత్తిడి, ఇతర కారణాలతో ప్రాణాలు తీసుకున్న ఘటనలు చోటుచేసుకున్నాయి. గతంలో సంచలన ఘటనలు ఈ విద్యాసంస్థ గతంలోనూ వివాదాలకు కారణమైంది. గత ఏడాది క్యాంపస్ భద్రతా సిబ్బంది తనిఖీలలో ఇద్దరు విద్యార్థుల వద్ద గంజాయి, సిగరెట్ ప్యాకెట్లు బయటపడటం తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ ఘటనలతో పాటు తాజాగా జరిగిన విద్యార్థి ఆత్మహత్య క్యాంపస్ భద్రత, మానసిక ఆరోగ్యంపై మరిన్ని ప్రశ్నలు లేవనెత్తుతోంది.

## భక్తుల సౌలభ్యానికి ప్రత్యేక ఏర్పాట్లు

>> ఏవిఎస్ రాజశేఖర్, తిరుమల సీఐలు విజయకుమార్, రాముడు, సిఇ సత్యనారాయణ, సిపిఆర్ ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ నీలిమతో కలసి టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఏర్పాట్లను పరిశీలించారు. మాఢవీధుల్లో వాహనసేవలు జరిగే సమయంలో గత అనుభవాల దృష్ట్యా భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సదుపాయాలు ఉంటాయన్నారు. పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల భద్రతా ఏర్పాట్లు పక్కా మాఢవీధుల్లోని గ్యాలరీల్లో పోలీసులు, శ్రీవారిసేవకులు, ఎస్పిఎఫ్, ఆక్టోపస్, విజిలెన్స్ బలగాలు భద్రతాపరంగా, సేవలకు సిద్ధంగా ఉంటారన్నారు. దాదాపు 2 లక్షలమంది లోపు భక్తులు రావచ్చని అంచనాతో అన్ని ఏర్పాట్లు చేపడుతున్నారు. ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు నిర్మాణం పనులు తనిఖీ చేశారు. గ్యాలరీల్లో భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు. టీ,కాఫీ, పాలు అందించేలా శ్రీవారిసేవకులు, టిటిడి ఉద్యోగులను నియమిస్తున్నామన్నారు. తిరుమలలో ట్రాఫిక్కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారని, అదనపు పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఏర్పాటుచేస్తున్నారు. ఆ తొమ్మిదిరోజులు అన్ని ఆర్జితసేవలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు దర్శనాలు, బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దుచేస్తున్నారు.

# బీఆర్ఎస్‌లో కీలక పరిణామం

# తెలంగాణ బొగ్గు గని సంఘం నుండి కవిత ఔట్



**హైదరాబాద్, ఆగస్టు21:** బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ఎదురైంది. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం గౌరవఅధ్యక్షురాలి పదవినుంచి ఆమెను తొలగించి, ఆస్థానంలో మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్‌నుఏకగ్రీవంగా ఎన్నుకోవడం రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. ఈ పరిణామంపై కవిత స్వయంగా స్పందించారు. తనను గౌరవ అధ్యక్షురాలి పదవి నుంచి తొలగించడం వెనుక రాజకీయ కారణాలే ఉన్నాయని ఆమె వ్యాఖ్యానించారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈఎన్నికలు కార్మిక చట్టాలకు విరుద్ధంగా జరిగాయని, సాంకేతికపరంగా ఇది తప్పు అని కవిత తీవ్రంగా విమర్శించారు. పదేళ్లుగా కార్మికులకు సేవ చేసే అవకాశం దక్కిందని, ఆ అనుభవాన్ని జీవితాంతం మరచిపోలేనని తెలిపారు. అదే సమయంలో కొత్తగా గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు కూడా తెలిపారు. అయితే, తనను తొలగించడం వెనుక కుట్రలు, జరిగాయని కవిత గట్టిగా ఆరోపించారు. కొందరు వ్యక్తులు తనపై రాజకీయ కుతంత్రాలు పన్నుతున్నారని, వారే తనను వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కార్మిక హక్కులకోసం ఎన్నో కృషులు చేశానని కార్మికుల ఐక్యతను దెబ్బతీయడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారని ఆమె పేర్కొన్నారు. కవిత తన పాత్రను గుర్తు చేస్తూ, తెలంగాణ ఉద్యమ సమయంలో సింగరేణి కార్మికులను ఏకతాటిపైకి తెచ్చి, రాష్ట్ర హక్కుల కోసం వారు పోరాడేలా ముందుండి నడిపించానని తెలిపారు. 2015లో టీబీజీకేఎస్ జనరల్ బాడీ సమావేశంలో 11 ఏరియాల నుంచి వచ్చిన 1000 మంది సభ్యుల సమక్షంలో గౌరవ అధ్యక్షురాలిగా తాను ఎన్నుకోబడ్డానని గుర్తు చేశారు. అప్పట్లో అన్ని నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని తనకు కట్టబెట్టారని, అదే ఆధారంగా కార్మిక హక్కుల కోసం ఎన్నోకృషులు చేశానని అన్నారు. అంతేకాకుండా, సింగరేణి కార్మికుల సమస్యలు, వారి హక్కుల కోసం తాను గళమెత్తానని చెప్పారు. కార్మిక వర్గం బలహీనపడకూడదని, వారి ఐక్యతే వారికి బలమని కవిత మరోసారి పునరుద్ఘాటించారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో కొందరు దురుద్దేశంతో తనను తొలగించే కుట్ర పన్నారని స్పష్టం చేశారు. పార్టీలో జరుగుతున్న అంతర్గత పరిణామాలను తాను ప్రశ్నించడం వల్లే తనపై కక్షగట్టారని కవిత పేర్కొన్నారు. రాష్ట్రంలో నిలిపివేసిన డిపెండెంట్ ఉద్యోగాలను కేసీఆర్‌కురాసిన లేఖలీక్ చేసిన కుట్రదారులు ఎవరోబయట పెట్టాలని తానుకోరినందుకు తనను వేధింపులకు గురి చేస్తున్నారని ఆమె ఆరోపించారు. గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నా లేకపోయినా. కార్మికుల కుటుంబంలో ఒక సభ్యురాలిగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని కవిత హామీ ఇచ్చారు. తన పదవీకాలంలో కార్మికుల కోసం చేసినకృషిని కవిత వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో నిలిపి వేసిన డిపెండెంట్ ఉద్యోగాలను కేసీఆర్ ను ఒప్పించితిరిగికారుణ్యనియామకాలపేరుతోపునరుద్ధరించానని తెలిపారు. తద్వారా 19,463 మంది యువతకు ఉద్యోగాలు లభించాయని సంతోషం వ్యక్తం చేశారు. సకల జనుల సమ్మెలో పాల్గొన్న కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా తెలంగాణ ఇంక్రిమెంట్ ఇప్పించానని చెప్పారు. దాంతో పాటు రూ.10లక్షలకు పైబడిన హౌసింగ్ లోన్‌పై వడ్డీ చెల్లింపు, క్వార్టర్స్‌కు ఉచిత కరెంట్, ఉచిత ఏసీ, ఫీ రీయింబర్స్‌మెంట్, ఆప్షనల్ సెలవులు, కార్పొరేట్ వైద్య సదుపాయాలు వంటి అనేక పథకాలను అమలు చేయడంలో క్రియాశీలంగా పని చేశానని ఆమె వివరించారు.

# హైదరాబాద్ లో ఒకే కుటుంబంలో ఐదుగురు ఆత్మహత్య

**హైదరాబాద్, ఆగస్టు21:** జీవితం అందమైనది మాత్రమే కాదు విలువైనది కూడా. దేవుడు మనకు ఇచ్చిన ఈ జీవితాన్ని అనేకులకు ఆదర్శంగా జీవించాలి. దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారు, కేన్సర్, కిడ్నీ వంటి పెద్ద జబ్బులతో బాధపడుతున్న వారు తాము బతకాలని ఎంతగా తపిస్తుంటారో మనం గమనించే ఉంటాం. ఏవిధంగానైె బతికి బట్టకట్టాలని కఠినమైన ట్రీట్మెంట్ లకోసం పాటుపడుతుంటారు. వారిని చూస్తే అనిపిస్తుంది జీవితం ఎంత విలువైనదో. అందంగా లేనని, ఆర్థిక సమస్యలు ఉన్నాయని, కుటుంబ సమస్యలు ఉన్నాయని, కెరీర్‌ఎదగలేకపోతున్నామని చిన్నచిన్న కారణాలకే ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారి సంఖ్య ఇటీవల పెరగడం విచారకరం. ఎందుకు ఇదంతా చెబుతున్నారని అనుకుంటున్నారా? అయితే మీరే చదవండి ఈ వార్తను. ఆత్మహత్యకు పాల్పడ్డ కుటుంబం హైదరాబాద్ లోని మియాపూర్‌లో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఆత్మహత్యకు పాల్పడ్డారు. వీరంతా ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుల్లో అత్త, మామ, భర్త, భార్య, రెండేళ్ల చిన్నారి ఉన్నారు. ఆత్మహత్యకు కారణాలు తెలియదు. ఆర్థిక సమస్యలు ఏమైనా ఉన్నాయా లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయో పోలీసులు విచారిస్తున్నారు. ఒకేసారి కుటుంబం ఆత్మహత్య చేసుకోవడంతో బంధువులు, ఇరుగుపొరుగు వారు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నిన్నటి వరకు తమతో ఆనందంగా పలకరించిన కుటుంబం ఇలా విగతజీవులుగా మారడం తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. వారికున్న కష్టాలు ఏకొద్దిగానైనా తమతో పంచుకుని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని బంధువులు వాపోతున్నారు.



## హీరోయిన్ లా కనిపించాలని.. భర్త హింసిస్తున్నాడని ఓ భార్య ఫిర్యాదు



**లక్నో, ఆగస్టు21:** సినీ ప్రపంచం అంటేచాలా మంది అభిమానులకు మోజు. హీరోలు, హీరోయిన్లు తెరపై ఎలా కనిపిస్తారో, వారు వేసే దుస్తులు, వారి శరీర భంగిమ, వారి స్టైల్ అన్నీ చాలా మందికి ఆకర్షణగా ఉంటాయి. ఈ మోజు కొన్నిసార్లు అతి స్థాయికి చేరుతుంది. తెరపై చూసే ఆ ఆకర్షణ నిజజీవితంలో కూడా కావాలని ప్రయత్నించే వారు కొందరు ఉంటారు. ముఖ్యంగా హీరోయిన్ల అందం, గ్లామర్‌కి మగవారు ఎక్కువగా ఆకర్షితులవుతుంటారు. అలాంటి ఆలోచనలను తమ కుటుంబ జీవితంలోకి తీసుకువచ్చి, భార్యలను వేధించే పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయి. తాజాగా అలాంటి ఘటన ఉత్తరప్రదేశ్‌లో చోటుచేసుకుని, ఆ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. గ్లామర్‌గా రెడీ కావాలని బలవంతం చేయడం ఉత్తరప్రదేశ్‌కి చెందిన ఓ వ్యక్తి బాలీవుడ్ నటి నోరా ఫతేహి పట్ల ప్రత్యేకమైన మోజు పెంచుకున్నాడు. తెరపై ఆమె డ్యాన్స్‌లు, శరీర సౌందర్యం చూసి పూర్తిగా ప్రభావితమయ్యాడు. ఆ మోజు తన భార్య జీవితాన్ని దుర్భరంగా మార్చింది. భార్యను నోరా ఫతేహిలా తయారవ్వాలని, ఆమెలా శరీర ఆకృతిని కలిగి ఉండాలని రోజూ ఒత్తిడి చేయడం మొదలుపెట్టాడు. భార్యను అలాంటి గ్లామర్‌గా రెడీ కావాలని బలవంతం చేయడంతో పాటు, తనకు నచ్చని రూపంలో ఉందని తరచూ విమర్శించేవాడు. ప్రతీ ఒక్కరికీ వారి శరీర నిర్మాణం, స్వభావం వేరు. కానీ ఆ భర్త మాత్రం ఈ విషయాన్ని అంగీకరించలేదు. తన భార్య తప్పనిసరిగా సినీ హీరోయిన్‌లా కనిపించాలనే పట్టుదలతో ఆమెపై ఒత్తిడి పెంచుతూ వచ్చాడు. అత్తమామలు తన శారీరక రూపాన్ని ఎగతాళి చేసే వారు మాటలతోనే కాదు, శారీరకంగా కూడా వేధింపులు పెట్టినట్లు సమాచారం. భర్త అతి మోజు భార్య జీవితాన్ని నరకంగా మార్చేసింది. బాధితురాలు ఈ ఏడాది మార్చి 6న మీరట్‌కు చెందిన ప్రభుత్వ స్కూల్ టీచర్ అయిన శివం ఉజ్వల్‌ను వివాహం చేసుకుంది. ఆమె సాధారణ ఎత్తు, రంగు ఉన్నప్పటికీ.. తన భర్త, అత్తమామలు తన శారీరక రూపాన్ని ఎగతాళి చేసేవారు. పెళ్లి తర్వాత తన జీవితం నాశనమైందని, తనకి నోరా ఫతేహి లాంటి అమ్మాయి కావాలంటూ శివం వేధించేవాడు. నోరా ఫతేహిలా కనిపించడానికి.. రోజుకు మూడు గంటలు వ్యాయామం చేయాలని భర్త తనపై ఒత్తిడి చేసేవాడని భార్య తెలిపింది. ఒకవేళ ఏరోజైనామూడు గంటలువ్యాయామం చేయకపోతే ఆ రోజు ఆహారం ఇవ్వకుండా వేధించేవాడని ఆరోపించింది. గర్భస్రావ మాత్రలు ఈ వేధింపులే కాకుండా తన భర్త ఇతర మహిళల పట్ల మోజు పడతారని. సోషల్‌మీడియాలో వారి అభ్యంతరకరమైన ఫోటోలు, వీడియోలు చూసేవాడని ఆ మహిళ ఆరోపించింది. తాను గర్భవతి అయినప్పుడు తన భర్త రహస్యంగా గర్భస్రావ మాత్రలు ఇచ్చాడని ఆరోపించింది. అంతే కాకుండా అదనపు కట్నం కోసం తన అత్తమామలు కూడా వేధించారని ఫిర్యాదులో పేర్కొంది. పెళ్లిలో దాదాపురూ.76లక్షలు ఖర్చుచేశామని, ఇందులో రూ.16లక్షల విలువైన నగలు, రూ.24 లక్షల విలువైన మహీంద్రా స్కార్పియో, రూ.10లక్షల నగదు ఇచ్చామని తెలిపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు భర్త, అత్త, మామ, వదినపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన సమాజంలో పెరిగిపోతున్న కట్నం వేధింపులు మహిళల పట్ల దారుణమైన ప్రవర్తనకు అద్దం పడుతోంది.

# బీసీలతో కొత్త పార్టీ అంటున్న మల్లన్న



**హైదరాబాద్, ఆగస్టు21:** తెలంగాణ రాష్ట్ర రాజకీయ దృశ్యంలో ఒక కొత్త మలుపు రాబోతోంది. బీసీ వర్గాలకు నిజమైన రాజకీయ అధికారాన్ని అందించాలన్న లక్ష్యంతో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భావానికి ముహూర్తం నిర్ణయించబడ్డది. ఈ కొత్త పార్టీ పునాదులను శాసనమండలి సభ్యుడు తీన్మార్ మల్లన్న ఖరారుచేశారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థపై ఆయన తీవ్రంగా విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో క్రియాశీలంగా ఉన్న ప్రధాన పార్టీలన్నీ కొన్ని ప్రత్యేక సామాజిక వర్గాల పరిమితంగా మారిపోయాయని, ముఖ్యంగా రెడ్డి, వెలమ వర్గాలే అధిక పదవులను ఆక్రమిస్తున్నాయన్నారు. బీసీల ఓట్లతో పార్టీలు అధికారానికి వచ్చినా, వాటి ప్రయోజనాలు మాత్రం మిగిలిన వర్గాలకే తరలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తనది ప్రత్యేక పార్టీ అన్న.. మల్లన్న ఈ పరిస్థితికి ఇక ముగింపు పలకాల్సిన అవసరం ఉందని మల్లన్న వ్యాఖ్యానించారు. బీసీల స్వాభిమానం నిలబెట్టేందుకు ప్రత్యేక రాజకీయ వేదిక అవసరం. ఇకపై మన ఓట్లతో మనమే విజయం సాధించి, మనకే పదవులు రావాలి. ముఖ్యమంత్రి పదవి నుంచి మున్సిపల్ చైర్మన్ వరకు బీసీలు నిలవాల్సిన సమయం వచ్చింది"అని ఆయన ధ్వజమెత్తారు. ఇదిలా ఉండగా, మంచిర్యాలలో బీసీ యువతపై అక్రమ కేసులు నమోదుచేస్తున్న అధికారులపై తీవ్రంగా స్పందించిన మల్లన్న, ఇలాంటి వేధింపులను భరించేది లేదు. బీసీలకు హాని జరిగితే అది రాష్ట్రవ్యాప్తంగా పోరాటానికి నాంది అవుతుంది"అని హెచ్చరించారు. సంక్షిప్తంగా చెప్పాలంటే, బీసీ వర్గాల ప్రాధాన్యాన్ని పెంచే లక్ష్యంతో తెలంగాణలో ఒక కొత్త రాజకీయ శక్తి అభివృద్ధి చెందుతోంది. ఇది రాష్ట్ర రాజకీయాలను గణనీయంగా ప్రభావితం చేసే అవకాశం ఉంది.



## పబ్జి ఆడొద్దన్నందుకు 13 ఏళ్ల బాలుడు ఆత్మహత్య

**భైంసా, ఆగస్టు21:** ఈ మధ్య కాలంలో పిల్లలు చిన్న చిన్న విషయాలకే పెద్ద కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఎక్కువగా మొబైల్స్ చూడడం, ఆన్లైన్ గేమ్స్ ఆడటం, తల్లితండ్రులపై ఊరకనేకోప్పడటం వంటివిచేస్తున్నారు. ఆన్‌లైన్ గేమ్స్‌కి బానిసై, తల్లిదండ్రుల మందలింపులు, చదువు ఒత్తిడి వంటి కారణాలతో ఆత్మహత్యలు చేసుకోవడం, తల్లితండ్రులకు మరువలేని శోకంమిగుల్చుతున్నారు. అలాంటి సంఘటనే ఇక్కడజరిగింది. తల్లితండ్రులు పబ్జిగేమ్ ఆడద్దన్నందుకు 13 ఏళ్ల బాలుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. నిర్మల్ జిల్లా భైంసాలో పబ్‌జీ మొబైల్ గేమ్‌కి బానిసైన ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. చిన్న వయసులోనే ఇలాంటి సంఘటన చోటుచేసుకోవడం తల్లిదండ్రులను కన్నీటి మున్నీరులో ముంచేసింది. పబ్‌జీ వ్యసనం ఆఖరికి ప్రాణం తీసింది భైంసాలో నివసిస్తున్న భేతిసంతోష్ కుటుంబం చిన్న వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ఆయన కుమారుడు రిషేంద్ర (13), 9వ తరగతి విద్యార్థి. చదువుతో పాటు రిషేంద్ర మొబైల్‌లో పబ్‌జీగేమ్ ఆడడంలో మునిగిపోయేవాడు. రోజంతా గేమ్ ఆడటమే అలవాటుగామారింది. పబ్‌జీ ఆడొద్దని తల్లిదండ్రులు ఎన్నిసార్లు మందలించినా, రిషేంద్ర వినేవాడు కాదు. మళ్లీ అదే అలవాటు కొనసాగించాడు. చివరికి, తాజాగా తండ్రి సంతోష్, తల్లి మరోసారి మందలించడంతో మనస్థాపం చెందిన రిషేంద్ర ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబంలో విషాదంకు మారుడు మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రులు విషాదంలోమునిగిపోయారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తూ రిషేంద్ర మృతిని జీర్ణించుకోలేక పోతున్నారు. ఒక్క చిన్న కారణం వల్ల కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. పోలీసుల విచారణ సమాచారం అందుకున్న భైంసా పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. విద్యార్థి ఆత్మహత్య వెనుక ఉన్న పరిస్థితులను దర్యాప్తు చేస్తున్నారు.


# గాజాపై మళ్ళీ ఇజ్రాయెల్ దాడులకు సిద్ధం

**ఇజ్రాయెల్, ఆగస్టు21:** గాజాలో కాల్పుల విరమణ కోసం మధ్యవర్తులు శాంతి చర్చలకు తీవ్రంగా కృషి చేస్తుండగా, ఇజ్రాయెల్ తీసుకున్న తాజా నిర్ణయం అంతర్జాతీయ వర్గాల్లోకలకలం రేపింది. గాజా నగరంపై పూర్తి నియంత్రణ సాధించేందుకుప్రత్యేక సైనిక ఆపరేషన్‌కు ఆమోదం తెలుపుతూ, ఇజ్రాయెల్ రక్షణ శాఖ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఆ పరేషన్‌కు గిడియన్స్ చారియట్స్ అనే పేరు పెట్టగా, దాని ప్రధాన ఉద్దేశ్యం గాజా నగరాన్ని చుట్టుముట్టడం, హమాస్ ఆధిపత్యాన్ని నిర్వీర్యం చేయడం, బందీలను విడిపించడం, తద్వారా నగరంపై పూర్తి భద్రతా ఆధిపత్యాన్ని ఏర్పరచడం. ఈ వ్యూహాత్మక దాడికి అవసరమైనంత మంది బలగాలను ఇప్పటికే సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ దశలో సుమారు 60,000 రిజర్వ్ సైనికులు రంగంలోకి దించబోతున్నారు. కాల్పులక విరమణ ఉప్పందంపై స్పందించిన నెతన్యాహు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి బుధవారం ఈ ప్రణాళికకు అధికారికంగా మంజూరు ఇచ్చారు. ప్రణాళిక ప్రకారం గాజా నగరాన్ని త్వరితగతిన అదుపులోకి తెచ్చేలా చర్యలు చేపట్టాలని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆదేశించారు. ఇప్పటికే ఇజ్రాయెల్ సైన్యం గాజా సరిహద్దుల్లో మోహరించి, కొన్ని ప్రాంతాల్లో తమ ఆధిపత్యాన్ని నెలకొల్పినట్టు సమాచారం. భూతల దాడికి రంగం సిద్ధమవుతోందని తాజా ఉపగ్రహ చిత్రాలు సూచిస్తున్నాయి. ఇజ్రాయెల్



ఈ చర్యలపై హమాస్ తీవ్రంగా స్పందించింది. కాల్పుల విరమణ కోసం మధ్యవర్తులు చేసిన ప్రయత్నాలను నెతన్యాహు విస్మరించారని హమాస్ ఆరోపించింది. తాము అంగీకరించిన ఒప్పందం పై ఇజ్రాయెల్ సానుకూలంగాస్పందించకపోవడం దారుణమని పేర్కొంది. బందీల విషయంలో ఇజ్రాయెల్ ప్రదర్శిస్తున్న వ్యవహార శైలి ఆందోళన కలిగించేదిగా ఉందని విమర్శించింది. ఇదిలా ఉండగా, గాజా ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. మానవతా విపత్తు తీవ్రత దారుణంగా పెరిగిందని, ప్రజలు తీవ్ర ఆహార సమస్యలు ఎదుర్కొంటున్నారని సంబంధిత నివేదికలు వెల్లడిస్తున్నాయి. గాజాలోని 81 శాతం కుటుంబాలు తీవ్ర ఆహార కొరతతో బాధపడుతున్నాయని, పోషకాహార లోపం బాలల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నదని పేర్కొంటున్నాయి. ఈపరిస్థితుల్లో తక్షణ కాల్పుల విరమణ అవసరం అనే పిలుపుఅంతర్జాతీయంగా వెల్లువెత్తుతోంది. ఇజ్రాయెల్ ప్రభుత్వం తాజాగా గిడియన్స్ చారియట్స్ పేరుతో ఒక భారీ సైనిక ఆపరేషన్‌కు ఆమోదం తెలిపింది. దీని ముఖ్య ఉద్దేశ్యంగా జానగరాన్ని పూర్తిగా చుట్టుముట్టడం, హమాస్ ఉగ్రవాద శక్తులను నిర్వీర్యం చేయడం, బందీలను విడిపించడం, భద్రతా ఆధిపత్యాన్ని స్థాపించడం. ఉగ్రచర్యలను అంత మొందించేందుకు, బందీలను విడిపించేందుకు, గాజా నగరంపై పూర్తి నియంత్రణ సాధించేందుకు ఈ వ్యూహాత్మక దాడికి ఇజ్రాయెల్ సిద్ధమవుతోంది.

## మాట్లాడలేకపోతున్న వినోద్ కాంబ్లీ




**న్యూఢిల్లీ, ఆగస్టు21:** భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ తీవ్రఅనారోగ్య సమస్యల తో బాధపడుతున్నట్లు ఆయన సోదరుడు వెల్లడించారు. ప్రస్తుతం 53 సంవత్సరాల వయస్సు ఉన్న కాంబ్లీ నడవలేని, మాట్లాడలేని స్థితిలో ఉన్నారని ఆయన చెప్పారు. ఒకప్పుడు భారత క్రికెట్ జట్టులో అగ్రశ్రేణి ఆటగాడిగా పేరు తెచ్చుకున్న కాంబ్లీ, ప్రస్తుతం అనేక ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. అభిమానులు, క్రికెట్ వర్గాలనుంచి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షలు వ్యక్తమవుతున్నాయి. చికిత్సకు సాయం చేసిన సచిన్ గతంలో, డిసెంబర్ 2024లో మూత్రనాళ ఇన్ఫెక్షన్, కాళ్ళు, చేతులు తిమ్మిరి వంటి సమస్యలతో కాంబ్లీ ఆసుపత్రిలో చేరారు. కొంతకాలం చికిత్స పొందిన తర్వాత ప్రస్తుతం ఆయన ఇంట్లోనే చికిత్స తీసుకుంటున్నారు. కాంబ్లీ ఆర్థికంగా కూడా ఇబ్బందులు పడుతున్నారని, ఆయన చికిత్సకు తన స్నేహితుడు, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఆర్థికంగా సహాయం అందించారని ఆయన సోదరుడుతెలిపారు. దేశం కోసం 104 వన్డేలు, 17 టెస్టులు ఆడిన కాంబ్లీ ఈ దుస్థితిలో ఉండటం బాధాకరమని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. భారత క్రికెట్ వర్గాల స్పందన వినోద్ కాంబ్లీ అనారోగ్యంపై క్రికెట్ అభిమానులు ఆందోళనవ్యక్తంచేస్తున్నారు. భారత క్రికెట్ నియంత్రణ మండలి, ఇతర క్రికెట్ సంస్థలు ఆయనఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించి, అవసర మైన సాయం అందించాలని కోరుతున్నారు. కాంబ్లీ లాంటి ప్రతిభావంతుడు, దేశానికి సేవ చేసిన క్రీడాకారుడు ఇలాంటి పరిస్థితుల్లో ఉండటం చాలా దురదృష్టకరం. ఆయన త్వరగా కోలుకుని, సాధారణ జీవితం గడపాలని అందరూ కోరుకుంటున్నారు.

## ఉద్ధృతంగా గోదావరి..

భద్రాచలం వద్ద గోదావరి నదికి వరద ఉధృతి కొనసాగుతోంది. ప్రస్తుతంఅక్కడనీటిమట్టం50.3 అడుగులకు చేరుకోవడంతో, రెండో ప్రమాద హెచ్చరిక అమలవుతోంది. గోదావరి పరివాహక ప్రాంతాల్లో భారీవర్షాలుకు రవడంతో ఎగువనుంచి వరదప్రవాహం పెరుగుతోంది. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. అధికారులు సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారు. భద్రాచలం వద్దఉన్న వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజీల వద్దపరిస్థితి ధవళేశ్వరం కాటన్ బ్యారేజి వద్ద కూడా గోదావరికి వరద భారీగా వస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ విడుదల చేసిన సమాచారం ప్రకారం, ధవళేశ్వరం వద్ద ప్రస్తుతం 9.75 లక్షల క్యూసెక్కుల ఇన్, ఔట్ ఫ్లో కొనసాగుతోంది. ఉదయం 11 గంటల లోపు అక్కడ మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశముందని అధికారులు తెలిపారు.

వార్త
న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి



DOWNLOAD



## పెద్ది సినిమాతో హిట్ కొడతానంటున్న జాన్వీ కపూర్

**టాలీవుడ్,ఆగస్టు21:** జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో అడుగుపెట్టి ఎనిమిదేళ్లు పూర్తవుతున్నా,ఆమె కెరీర్‌లో పెద్ద విజయాలు అంతగా రాలేదు.కొన్ని మోస్తరు సక్సెస్‌లు మాత్రమే సాధించి సరిపెట్టుకోవాల్సి వచ్చింది.అయితే,తన తల్లి శ్రీదేవి కలలు గన్నట్టు, దక్షిణాదిలో ముఖ్యంగా టాలీవుడ్‌లో ఒక ఘన విజయాన్ని అందుకోవాలని జాన్వీ ఆశపడుతోంది.దేవరతో టాలీవుడ్ ఎంట్రీ తెలుగు సినిమా రంగంలో ప్రవేశించడానికి జాన్వీ కపూర్ చాలా కథలు విన్నప్పటికీ,చివరకు కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిన దేవర సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.కానీ ఆసినిమా భారీ అంచనాలు పెంచుకున్నప్పటికీ,ఆశించిన స్థాయి విజయాన్ని అందించలేదు.దీనితో జాన్వీకొంత నిరుత్సాహానికి గురైనట్టుగా సమాచారం.పెద్దిలో కొత్త ఆశలు దేవర తర్వాత జాన్వీకి లక్కీగా మరోభారీ అవకాశం వచ్చింది.బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న పెద్దిసినిమాలో జాన్వీ హీరోయిన్‌గా నటిస్తోంది.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది.వచ్చే సంవత్సరం మార్చిలో విడుదల కావడానికి సిద్ధమవుతున్న ఈ చిత్రంతో హిట్ ఖాయం చేసుకోవాలని జాన్వీ పట్టుదలగా ఉంది.సమయంలో వచ్చిన ఊహాగానాలు ఎన్టీఆర్,రామ్‌చరణ్‌కలిసి ఆర్‌ఆర్‌ఆర్ చేస్తున్నప్పుడు, జాన్వీ కపూర్ ఆ సినిమాలో నటించే అవకాశం దొరుకుతుందనే వార్తలు చక్కర్లు కొట్టాయి. అప్పుడు అభిమానులు కూడా ఆమెను ఈఇద్దరు స్టార్ హీరోల సరసన చూడాలని ఆశపడ్డారు.ఆ అవకాశం నిజం కాలేకపోయినా,తరువాత జాన్వీ మొదటి రెండు తెలుగు సినిమాలను కూడా ఈ ఇద్దరు హీరోలతోనే ప్లాన్ చేయడం ఆసక్తికరంగా మారింది. వచ్చే మార్చిలో విడుదల కానున్నపెద్ది సినిమాతో హిట్టు పట్టుకెళ్లాలనే పట్టుదలతో జాన్వీ ఉన్నట్టుగా సమాచారం.

## శాశ్వత మరమ్మతులు

రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లవివరాల పైరాష్ట్ర రోడ్లుభవనాలు,సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆరాతీయగా ఇంజనీర్లు వర్షం కారణంగా దెబ్బతిన్న రోడ్లతాత్కాలిక పునరుద్దరణకురూ.46కోట్లు, శాశ్వత పునర్దరణకు రూ. 984 కోట్లు అవుతుందని మంత్రికి వివరించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అలసత్వం వద్దు



**హైదరాబాద్, ఆగస్టు21:**ప్రభుత్వంఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం విషయంలో అలసత్వం లేకుండా చూడాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు సూచించారు.బుధవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నగరంలో నిర్వహించారు. జిల్లా ఇంఛార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇంచార్జులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అభివృద్ధి అజెండాగా అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు ఇందిరమ్మ ఇళ్లు రహదారులు సాగునీటి ప్రాజెక్టులు విద్య వైద్య రంగాల్లో జరుగుతున్న అబివృద్ధి కార్యక్రమాల పురోగతి పై చర్చించారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైజింగ్ తెలంగాణ లక్ష్యంగా సాగుతున్న పాలనలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు పార్టీ నియోజకవర్గ ఇంఛార్జు నిబద్ధతతో నిజాయితీగా పని చేయాలని మంత్రి తుమ్మల దిశానిర్దేశం చేశారు. సాగునీటి ప్రాజెక్టులపై రైతు భరోసా రైతు రుణమాఫి పై బిఆర్ఎస్ బిజెపి నేతలు చేస్తున్న అసత్య ప్రచారం క్షేత్ర స్థాయిలో తిప్పికొట్టాలని మంత్రితుమ్మలతెలిపారు.సన్నబియ్యం పథకం మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సుప్రయాణం రైతుభరోసా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా ప్రభుత్వంపై ప్రజానీకం విశ్వాసంగా ఉన్నారని మంత్రి తుమ్మల తెలిపారు.అభివృద్ధి,పారదర్శక పాలనపై ఫోకస్ పెట్టాలిపెండింగ్ సాగు నీటిప్రాజక్టులు రహదారులు నిర్మాణంలోఫోకస్ పెట్టాలని అన్నివర్గాల వారికి పార్టీలకు అతీతంగా ప్రజాపాలనలో పారదర్శకంగా ఉండాలని మంత్రి తుమ్మల తెలిపారు. పత్తి వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగు వైపు రైతాంగం ఆసక్తి కలిగేలా ప్రోత్సహించాలని అభివృద్ధిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తనదైన ముద్ర వేయాలని మంత్రి తుమ్మల అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు పార్టీ బలోపేతం పై ప్రధాన దృష్టి పెట్టాలని, గత ప్రభుత్వ అరాచక అవినీతి కోటలు బద్దలు కొట్టి కాంగ్రెస్ జెండామోసిన కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని,గ్రామ స్థాయిలో పార్టీబలోపేతం చేయాలని బిజెపి,బిఆర్ఎస్ రెండు పార్టీలఎలా తెలంగాణ అభివృద్ధికి అడ్డు పడుతున్నారనే విషయాలపై పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలనిమంత్రితుమ్మల దిశా నిర్దేశంచేశారు.

## వన్డే కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్?



**న్యూఢిల్లీ,ఆగస్టు21:** భారత క్రికెట్‌లో సారథ్యం మార్పుదశలో ఉందనిచెప్పొచ్చు.రాబోయే సెప్టెంబర్ 9న ప్రారంభమయ్యే ఆసియా కప్ కోసం బీసీసీఐ ఇటీవల ప్రకటించిన జట్టులో శ్రేయస్ అయ్యార్‌కు చోటుదక్కకపోవడం పెద్దచర్చనీయాంశమైంది.నిరంతర ఫామ్‌లోఉండి,వన్డే క్రికెట్‌లో మంచి ప్రదర్శనలు కనబరుస్తున్న శ్రేయస్‌ను పక్కన పెట్టడంతో అభిమానులు తీవ్రంగా అసంతృప్తి వ్యక్తం చేశారు.అయితే తాజాగా వెలువడిన సమాచారం ప్రకారం,వన్డే కెప్టెన్సీ బాధ్యతలు భవిష్యత్తులో శ్రేయస్ అయ్యార్‌కుఅప్పగించాలనే ఆలోచన బీసీసీఐలో నడుస్తోందట.ప్రస్తుతం వన్డే జట్టుకు రోహిత్‌శర్మ నే కెప్టెన్‌గా కొనసాగిస్తున్నాడు.కానీ ఆయన ఇప్పటికే టెస్ట్,టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికాడు.ఇక త్వరలోనే వన్డేలకు కూడా రిటైర్మెంట్ ప్రకటించే అవకాశముంది. అలాంటి సందర్భంలో కొత్త కెప్టెన్ ఎవరవుతారన్న ప్రశ్న సహజంగానే ముందుకు వచ్చింది. టెస్టులకు శుభ్‌మన్ గిల్,టీ20లకు సూర్యకుమార్ యాదవ్ సారథ్యం వహిస్తున్నారు.ఇక వన్డేలకు వారసుడు ఎవరు అన్నదాని పై ఎక్కువఆసక్తినెలకొంది.పెద్దలు యోచిస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది ఈ క్రమంలోనే కెప్టెన్సీ రేసులో శ్రేయస్ అయ్యార్ ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది.రోహిత్ తర్వాత శ్రేయస్ అయ్యార్‌కే సారథ్య బాధ్యతలు అప్పగించే ఛాన్స్ ఉందని వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం 50 ఓవర్ల వన్డే మ్యాచ్‌లకు శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా ఉన్నారు. వర్క్‌లోడ్ నిర్వహణలో భాగంగా కెప్టీ బాధ్యతలు గిల్‌కు కాకుండా శ్రేయస్‌కు అప్పగించాలని బీసీసీఐ పెద్దలు యోచిస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఇప్పటికే ఆసియా కప్ వైస్ కెప్టెన్సీ బాధ్యతలు గిల్‌కు అప్పగించిన సంగతి తెలిసిందే. ఇక రాబోయే రోజుల్లో టీమిండియా వరుస ద్వైపాకిక సిరీస్లు, ఐసీసీ ఈవెంట్లలో ఆడనుంది.మూడు ఫార్మాట్లలో ఒకే ఆటగాడు కెప్టెన్‌గా ఉండటం సాధ్యం కాదు.అందుకే గిల్‌కు టెస్టు కెప్టెన్సీతో పాటు టీ20ల్లో వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించినట్లు బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. భవిష్యత్తులో గిల్ టీ 20 కెప్టెన్ అయ్యే ఛాన్స్ కూడా ఉంది. కానీ వన్డే కెప్టెన్సీ మాత్రం శ్రేయస్ అయ్యార్ లాంటి ప్లేయర్లే కెప్టెన్సీ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది.టీమ్ ఇండియా జట్టుగా కెప్టెన్‌గా మరో విషయం ఏంటంటే శ్రేయస్ అయ్యార్ ఇప్పటిదాకా ఒక్కసారి కూడా టీమ్ ఇండియా జట్టుగా కెప్టెన్‌గా ఉండలేదు.కానీ ఐపీఎల్‌లో మాత్రం అతడికి కెప్టెన్‌గా చేసిన అనుభవం ఉంది.ముంబై టీమ్‌గా అయ్యార్ కెప్టెన్‌గా ఉన్నాడు.అలాగే 2024/25 విజయ్ హజారే ట్రోఫీకి కూడా సారథ్యం వహించాడు. ఈ టోర్నమెంట్‌లో అతడు 5 మ్యాచ్‌లు ఆడి 325 పరుగులు చేశాడు. ఇక 2024 సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో కూడా అతడు ముంబై టీమ్‌కు కెప్టెన్‌గా ఉండిట్రోఫీ అందించాడు. ఇది లాఉండగా ఆసియా కప్2025 యూఏఈ వేదికగా సెప్టెంబర్9న ప్రారంభంకానుంది.సెప్టెంబర్ 28 వరకు అక్కడ మ్యాచ్‌లు జరగనున్నాయి. వీటిని టీ20 ఫార్మాట్‌లలోనే నిర్వహించనున్నారు.ఈ టోర్నీలో సెప్టెంబర్ 10న భారత జట్టు మొదటి మ్యాచ్ ఆడనుంది.సెప్టెంబర్ 14న భారత్, పాక్ మధ్య మ్యాచ్ జరగనుంది.సెప్టెంబర్ 19నలీగ్ చివరిమ్యాచ్‌లో చూసుకుంటే ఒమన్‌తో టీమిండియా తలపడనుంది.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



**విజయవాడ,ఆగస్టు21:** రాష్ట్రంలో పనిచేస్తున్న వివిధ ప్రభుత్వ ఉద్యోగులు ఫెన్షనర్ల సమస్యల సానుకూల పరిష్కారానికి అవసరమైన ప్రయత్నం చేయడం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ స్పష్టం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలపై చర్చించేందుకు బుధవారం రాష్ట్ర సచివాలయంలో సిఎస్ అధ్యక్షతన జాయింట్ స్టాఫ్‌కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈసమావేశంలో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఉద్యోగులకు సంబంధించి పెండిగ్ డిఏలు,పిఆర్సి బకాయిలు,ఆర్జిత సెలవుల నగదు చెల్లింపు బాకాయిలు తదితర అంశాలను సిఎస్ దృష్టికి తెచ్చారు.అనంతరం సిఎస్ మాట్లాడుతు ఈప్రభుత్వం వచ్చాక మొదటి సారి జరిగిన ఈ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తెలిపిన అన్ని అంశాలను నమోదు చేయడం జరిగిందని వాటన్నిటినీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి సకాలంలో పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నం చేయడం జరుగుతుందని సిఎస్ విజయానంద్ ఉద్యోగ సంఘాలకు చెప్పారు.ఉన్నతాధికారులు–ఉద్యోగ సంఘాల ప్రతినిధుల సమీక్షా సమావేశం సర్వీసెస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్, వైద్య ఆరోగ్య ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి,టిఆర్ అండ్ బి ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పిఆర్ అండ్ ఆర్డి ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్,ఆర్థిక, ప్రణాళికా శాఖల ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్, విద్యాశాఖ కార్యదర్శి కె.శశిధర్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, కళాశాల విద్యా డైరెక్టర్ భరత్ గుప్త, ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శి గౌతమ్ అల్లాడ తదితర అధికారులు పాల్గొన్నారు.అలాగే ఉద్యోగ సంఘాల నుండి ఎపి ఎన్జిజిఒ అధ్యక్షులు విద్యాసాగర్,ఎపిసచివాలయ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ మోహన్, రాష్ట్ర టీచర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ ఉన్నారు.

## ఇండియాను ప్రజాస్వామ్య భాగస్వామిగా భావించాలి:నిక్కీ హేలీ



**వాషింగ్టన్,ఆగస్టు21:** అమెరికా రిపబ్లికన్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకురాలు,ఐక్యరాజ్య సమితిలో మాజీరాయబారి నిక్కీహేలీ,అమెరికాముపటి అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయాలపై స్పందించారు.భారత్‌తో వాణిజ్య సంబంధాలను మెరుగుపరుచుకోవాలని అమెరికా రిపబ్లికన్ నేత నిక్కీహే పేర్కొన్నారు.ఇండియాను స్వేచ్ఛాయుత,ప్రజాస్వామ్య భాగస్వామిగా భావించాలని ఆమె అన్నారు.న్యూస్‌వీక్ మ్యాగ్జిన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా వస్తువులపై 50 శాతం దిగుమతి సుంకాన్ని విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో నిక్కీ హేలీ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకున్నది.ఇండియాను ప్రజాస్వామ్య భాగస్వామిగా భావించాలి: నిక్కీహేలీ–ఇండియాను ప్రజాస్వామ్య భాగస్వామిగా భావించాలి:నిక్కీహేలీవిదేశాంగ విధానంలో ట్రంప్ సర్కారు కొన్ని మార్పులు చేసుకోవాల్సి ఉంటుందని ఆమె అన్నారు.చైనాను అధిగమించే ఉద్దేశంలో.భారత్‌తో వాణిజ్య రిలేషన్‌ను దెబ్బతీసుకోవద్దు అని ఆమె సూచించారు.రష్యా నుంచి ఇంధనం ఎగుమతి చేసుకుంటుందన్న ఆరోపణపై భారత్‌పై అదనపు సుంకాలు విధించేందుకు ట్రంప్ నిర్ణయించిన విషయం తెలిసిందే.భారత్‌తో వాణిజ్య బంధానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఆ దేశంతో సంబంధాలను పెంచుకోవాలని ఆమె తెలిపారు. ఆసియాలో చైనా ఆధిపత్యాన్ని ఢీకొడుతున్న భారత్‌పై ఆంక్షలు విధించడం వ్యూహాత్మక తప్పిదం అవుతుందని ఆమె అన్నారు.చైనాతో వాణిజ్య బంధాన్ని తెంపుకున్న సమయంలో.అమెరికాకు ఇండియా కీలకం అవుతుందని హేలీ పేర్కొన్నారు.

## రష్యా కంపెనీలకు భారత్ రెడ్ కార్పెట్

రష్యా నుంచి చమురు కొనుగోలు కారణం చూపి భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ సుంకాలు (50 శాతం) విధించిన విషయం తెలిసిందే.భారత్‌అమెరికా మధ్య రష్యా చమురు దిగుమతులపై ఏర్పడిన ఉద్రిక్తతల నడుమ విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ రష్యా సంబంధాలపై మరింత సృజనాత్మకంగా ముందుకెళ్లాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా భారత్‌లోని కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలను ఆహ్వానించారు. మాస్కోలో బుధవారం జరిగిన భారత్–రష్యా అంతర్ ప్రభుత్వ కమిషన్ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పాల్గొన్నారు. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని ఈ సందర్భంగా విదేశాంగ శాఖ మంత్రి సూచించారు.ఎక్కువ చేయాలి,భిన్నంగా చేయాలి అన్నదే ఇరు దేశాల వాణిజ్యమంత్రంగా ఉండాలని అభిప్రాయపడ్డారు.రష్యా కంపెనీలకు భారత్ రెడ్ కార్పెట్ రష్యా కంపెనీలకు భారత్ రెడ్ కార్పెట్ గత నాలుగేళ్లలో భారత్–రష్యా ద్వైపాక్షిక వాణిజ్యం ఐదు రెట్లు పెరిగిందని జైశంకర్ స్పష్టం చేశారు.కానీ ఆ పెరుగుదలతో పాటు భారీ అసమతుల్యత కూడా ఉత్పన్నమైందని వ్యాఖ్యానించారు.2021లో 13 బిలియన్ డాలర్లుగా ఉన్న రెండు దేశాల వాణిజ్యం 2024–25లో 68 బిలియన్ డాలర్లకు చేరింది. అయితే, 2021లో 6.6 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్య లోటు ఇప్పుడు 59 బిలియన్ డాలర్లకు పెరిగింది. అంటే తొమ్మిది రెట్లు పెరిగింది.

## నాపై విషప్రయోగం జరిగింది



**టాలీవుడ్,ఆగస్టు18:** మెగాస్టార్ చిరంజీవి పేరు వినగానే తెలుగు సినీ ప్రేక్షకుల గుండెల్లో ఒక ప్రత్యేకమైన భావోద్వేగం ఉప్పొంగుతుంది. తెలుగు సినీ పరిశ్రమలో నాలుగు దశాబ్దాలకు పైగా తన అద్భుతమైన నటన, ఎనర్జీ, డ్యాన్స్,సామాజిక సేవలతో కోట్లాది మంది అభిమానులను సంపాదించిన చిరంజీవి ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు.ప్రస్తుతం ఆయన నటిస్తున్న విశ్వంభర" సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఈ చిత్రాన్ని బింబిసార ఫేమ్ వశిష దర్శకత్వం వహిస్తున్నారు.ఇందులో భారీగా జునీశ్రీ షాట్స్ ఉండబోతున్నాయని ఫిల్మ్ నగర్ టాక్.చిరంజీవి ఇంతకుముందు లేని విధంగా కొత్త కాన్సెప్ట్‌లో కనిపించబోతున్నారని తెలుస్తోంది.ఈసినిమా కోసం హాలీవుడ్ టెక్నీషియన్స్ కూడా పనిచేస్తున్నారని సమాచారం.అలాగే మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో కూడా మెగాస్టార్ ఓ చిత్రం చేస్తున్నారు. అనిల్ ఇటీవలే సంక్రాంతికి వస్తున్నాం,అనే సినిమాతో భారీ హిట్ అందుకున్నాడు. ఇప్పుడు మెగాస్టార్‌తో సినిమా చేసి తన విజయాల జాబితాలో మరో బ్లాక్‌బస్టర్‌ని నమోదు చేసుకోవాలని భావిస్తున్నాడు.సినిమా షూటింగ్ సమయంలో ఓ అభిమాని ఈ కాంబినేషన్‌పై అభిమానుల్లో అపారమైన అంచనాలు ఉన్నాయి. కామెడీ, ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌తోపాటు చిరంజీవి స్టైల్‌కు తగ్గ మాస్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా రాబోతోందని టాక్.రేపు ఆగస్టు 22న మెగాస్టార్ పుట్టిన రోజు.ఈ పుట్టిన రోజుతో చిరంజీవి 70వసంతాలు పూర్తి చేసుకోనున్నారు. మెగాస్టార్ బర్త్ డేను గ్రాండ్ గా సెలబ్రేట్ చేయడానికి అభిమానులు సిద్ధమవుతున్నారు.ఇదిలా ఉంటే మెగాస్టార్ గతంలో చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.గతంలో చిరు మాట్లాడుతూ.తన పై విషప్రయోగం జరిగిందని తెలిపారు.ఒక అభిమాని తనపై విషప్రయోగం చేశాడంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు చిరంజీవి.మరణమృదంగం అనే సినిమా షూటింగ్ సమయంలో ఓ అభిమాని చేసిన పని నా ప్రాణాల మీదకు తెచ్చింది.ఓ అభిమాని కేక్ తెచ్చి బలవంతంగా నా నోట్లో పెట్టాడు. అయితే నాకు కేక్ లాంటి వాటిని స్పూన్‌తో తినడం అలవాటు.వశీకరణం పౌడర్ తీసుకొచ్చి కేక్‌లో కలిపినట్లు తెలిసింది అయితే అతను నా నోట్లో పెట్టిన కేక్ చేదుగా అనిపించడంతో బయట పడేశా.అయితే అ సమయంలో అతను చేత్తో నాకుకేక్ తినిపించాడు.అంతేకాకుండా చేదుగా కూడా అనిపించింది.దీంతో వెంటనే బయట పడేశా. వెంటనే సెట్‌లో ఉన్నవారితో ఈ విషయంచెప్పాను.అతన్ని పట్టుకునికొడితే అసలునిజం బయటపెట్టాడు. అభిమాని తెచ్చిన కేక్ శాంపిల్స్‌ను టెస్టింగ్‌కు పంపించారు.టెస్ట్ చేసిన తర్వాత ఆ కేక్ లో విషం కలిసినట్లు తేలింది. కేరళ నుంచి ఏదో వశీకరణం పౌడర్ తీసుకొచ్చి కేక్‌లో కలిపినట్లు తెలిసింది.ఇది విని అందరూ షాక్‌కు గురయ్యారు. అయితే ఇక్కడ ఆశ్చర్యపడాల్సిన విషయమేమిటంటే కేక్ తినిపించినది నాకు పిచ్చి అభిమాని. అయితే అతనిని పట్టించుకోలేదనే కోపంతో నాపై వశీకరణ ప్రయోగం చేశాడు.ఈ విషయం తెలుసుకుని నేను వెంటనే అతన్ని క్షమించి వదిలేశా అని చెప్పుకొచ్చారు మెగాస్టార్.ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

## ముగిసిన ఏపీ కేబినెట్ భేటీ



**విజయవాడ,ఆగస్టు21:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా నిర్వహించిన కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు వేదికైంది. ఈ సమావేశంలో పలు ముఖ్యమైన అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. ముఖ్యంగా ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ 202530కి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇది పర్యావరణ పరిరక్షణ మరియు వనరుల సమర్థవంతమైన వినియోగంపై ప్రభుత్వం దృష్టి పెడుతున్నట్లు స్పష్టం చేస్తుంది. అంతేకాకుండా, అధికారిక భాషా కమిషన్ పేరును మండలి వెంకటకృష్ణారావు అధికారిక భాషా కమిషన్‌గా మార్చడానికి కూడా ఆమోదం లభించింది.నిర్మాణ,అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని,వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చేందుకు ఉద్దేశించిన నాలా చట్ట సవరణలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇది నగరాలు, పట్టణాల విస్తరణకు, పారిశ్రామిక అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుంది. 51వ సీఆర్డీఏ సమావేశంలో ప్రవేశపెట్టిన ప్రతిపాదనలకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతిలోని 29 గ్రామాల్లో రూ. 904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు పచ్చజెండా ఊపారు. అంతేకాకుండా, సీఆర్డీఏ పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫార్సులను కూడా ఆమోదించారు.ఉద్యోగ నియామకాలు, ఇతర నిర్ణయాలుప్రభుత్వ సేవలను మెరుగుపరచడంలో భాగంగా, గ్రామ,వార్డు సచివాలయాల్లో 2,778 పోస్టుల భర్తీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పోస్టులను డిప్యుటేషన్ మరియు ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్నారు.ఇది ప్రభుత్వ కార్యకలాపాలను వేగవంతం చేయడానికి సహాయపడుతుంది. అలాగే, మద్యం ప్రాథమిక ధరలు,విదేశీ బ్రాండ్లకు సంబంధించిన టెండర్ కమిటీ సిఫార్సులకు కూడా మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ నిర్ణయాలు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడంతో పాటు, పాలనాపరమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది

## పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ విజేతలకు సీఎం చంద్రబాబు అభినందనలు




**పులివెందుల,ఆగస్టు21:**కడప జిల్లా పులివెందుల,ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాల్లో జరిగిన ఇటీవల ఉప ఎన్నికల్లో కూటమి బలపరిచిన టీడీపీ అభ్యర్థులు విజయాన్ని సాధించారు.పులివెందుల నుంచి బీటెక్ రవి అర్ధాంగి లతారెడ్డి, ఒంటిమిట్ట నుంచి ముద్దు కృష్ణారెడ్డి విజేతలుగా నిలిచారు.ఈ గెలుపుతో టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.ముఖ్యమంత్రిని కలిసిన విజేతలు గెలుపొందిన లతారెడ్డి,ముద్దు కృష్ణారెడ్డి గురువారం ఉండవల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ను కలసి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు తమ విజయాన్ని ఆయనకు అంకితం చేస్తూ,భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజాస్వామ్య విజయమని చంద్రబాబు విజేతలను అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ గెలుపు కేవలం అభ్యర్థులది కాదని, మొత్తం ప్రజాస్వామ్యానికి సాధించిన విజయమని వ్యాఖ్యానించారు.కడప జిల్లాలో ప్రజలు ఇచ్చిన తీర్పు టీడీపీపై నమ్మకాన్ని మరింత బలపరిచిందని అన్నారు.పార్టీ శ్రేణుల కృషికి ప్రశంస ఈ విజయానికి వెనుక ఉన్న కారణాలను వివరించిన చంద్రబాబు, నేతల సమష్టి కృషి, కార్యకర్తల అంకితభావమే ఫలితంగా నిలిచిందని అభినందించారు.కడప జిల్లాలో పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేసినందుకు సరైన ప్రతిఫలం దక్కిందని పేర్కొన్నారు.భవిష్యత్ కోసం పిలుపు ఈ విజయాన్ని ఆపరిమితం చేయకుండా,భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహాన్ని కొనసాగించాలని చంద్రబాబు పార్టీ నేతలు,కార్యకర్తలకు సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఉండవల్లిలో జరిగిన సమావేశంలో కడప జిల్లా నేతలు,కార్యకర్తలు విస్తృతంగా పాల్గొన్నారు. గెలుపు పట్ల తమ సంతోషాన్ని ముఖ్యమంత్రితో పంచుకోవడంతో సమావేశం ఉత్సాహభరితంగా సాగింది. విజేతలతో పాటు జిల్లా నాయకులు భవిష్యత్తు వ్యూహాలపై చర్చించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించాలి : మహేష్ కుమార్

**హైదరాబాద్, ఆగస్టు21:**కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమం ను ప్రజలకు వివరించివారి మద్దతు కూడగట్టుకొని స్థానిక సంస్థల ఎన్నికలలో విజయదుందిభి మ్రోగించాలని వందకు వంద సర్పంచ్లు, ఎంటిపిసిలు,జడ్పీటిసిలు,ఎంపిపిలు,జడ్పీచైర్మన్లు కైవసం చేసుకోవాలని టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.బుధవారం గాంధీభవన్లో ఆర్మూర్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి పార్టీ ముఖ్య కార్యకర్తలతో టిపిసిసి చీఫ్ సమావేశమై స్థానిక సంస్థల ఎన్నికలతో ప్రతి బూత్ లెవల్ లో పార్టీని పటిష్ఠంగా ముందుకు తీసుకొని పొయే అవకాశం ఉంటుందని దాని కోసం కృషిచేయాలని ఆయన మార్గనిర్దేశనం చేశారు.ఆర్మూర్ నియోజకవర్గంలో స్థానిక సంస్థల అన్నింటని గెలవాలని అందుకు క్షేత్రస్థాయి లో పనిచేయాలని ప్రజలకు చేరువగా ఉంటూవారి సమస్యలను పరిష్కరించాలని ఆయనకోరారు.కార్యకర్తలు,నాయకులు కలిసికట్టుగా కష్టపడి పనిచేసి సర్పంచ్, ఎంపిటిసి,జడ్పీటీసీ, జిల్లా పరిషత్, మండల పరిషత్ లు అన్ని కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా పకడ్బందీగా ప్రణాళికతో ముందుకు పోవాలని అన్నారు. ఆర్మూర్ నియోజక వర్గాన్ని నా స్వంత నియోజక వర్గంగా చూసుకుంటా అని చెప్పారు. కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి సమస్యలు వచ్చినా కలిసికట్టుగా పనిచేసుకొని పరిష్కరించుకుందామని చెప్పారు. సమస్యలు ఉంటే ఇంచార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళితే నేనే వెంట ఉండి పని చేసి పెడతాఅని అన్నారు.ఆర్మూరులో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఆర్మూర్కు



ప్రభుత్వం నుంచి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు అయిందని త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నామని అన్నారు.42 శాతం బిసి రిజర్వేషన్లు విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాలలో అమలు అయ్యేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేసిందని అన్నారు. బీజేపీ కేంద్రంలో అటు బిల్లు అమలు కాకుండా ఇటు ఆర్డినెన్స్ అమలు కాకుండా అడ్డు పడుతుందని బిజెపి,బిఆర్ ఎస్ రెండు పార్టీలుకుమ్మక్కు అయ్యి బిసి రిజర్వేషన్లు అమలు కాకుండా అడ్డుపడుతున్నాయని ఇది ప్రజలు గమనించాలని ఆయన అన్నారు. కులాల వాటా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని రాహుల్ గాంధీ గారు మొట్టమొదట ఉద్యమాన్ని లేవనెత్తారని,ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి మంత్రి వర్గం ఎంతో కృతనిశ్చయంతో బిసి రిజర్వేషన్లు అమలు చేసేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకున్నారని అందుకోసం వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.ప్రజల్లోకి కాంగ్రెస్ సంక్షేమ పథకాల విస్తృత ప్రచారం చేయాలని పిలుపు దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వీటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని అన్నారు.రేషన్‌కార్డులు,సన్న బియ్యం,ఇందిరమ్మ ఇళ్లు.200యూనిట్ల కరెంట్ ఫ్రీ,ఆర్టీసీలలో మహిళలకు ఉచిత రవాణా,500 రూపాయలకు గ్యాస్,2 లక్షల రూపాయల వ్యవసాయ రుణాల మాఫీ,ఎకరాకు 12 వేలరైతు భరోసా, రెసిడెన్షియల్ స్కూల్స్, స్పోర్ట్స్ పాలసీ, ఫోర్త్ సిటీ లాంటి అనేక విప్లవాత్మక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని ఇవన్నీ కార్యకర్తలు, నాయకులు ప్రజల్లోకి విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో ఏ ప్రభుత్వం చేయనంత వేగంగా పకడ్బందీగా చేస్తున్న అంశాలలో ప్రచారం చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేలా చూడాలని అన్నారు.